

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

| RNI APTEL 2013/54510 |

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలిలి.



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 309 | పేజీలు - 08 | వెల - 05/- | గురువారం 05-11-2026

అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా జాతీయ

పరీక్షా విధానం ఉండాలి

నందన్ నీలేకని నేతృత్వంలోని హై పవర్డ్ టాస్క్ ఫోర్స్ బృందంతో చంద్రబాబు భేటీ

అన్ని రాష్ట్రాల ఏకాభిప్రాయంతో సంస్కరణలు చేపట్టాలని సీఎం సూచన

విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా పరీక్షల విధానం ఉండాలన్న మంత్రి లోకేశ్

పరీక్షల నిర్వహణలో సాంకేతికత వినియోగంపై దృష్టి సారించామన్న నీలేకని

ఏపీలో అమలవుతున్న టెక్నాలజీ విధానాలపై టాస్క్ ఫోర్స్ ఆసక్తి



భారతదేశంలోని విభిన్న రాష్ట్రాలు, విభిన్న భాషల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా జాతీయ పరీక్షా సంస్కరణలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను గౌరవిస్తూ, ఏకాభిప్రాయంతో అత్యంత పారదర్శకమైన, విశ్వసనీయమైన జాతీయ పరీక్షా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థికైనా, ఏ భాష మాట్లాడే వారికైనా న్యాయం జరిగేలా ఈ సంస్కరణలు రూపుదిద్దుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

బుధవారం అమరావతి సచివాలయంలో ఎగ్జామినేషన్ రిఫార్మ్స్ హై పవర్డ్ టాస్క్ ఫోర్స్ చైర్మన్ నందన్ నీలేకని నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. ఈ సందర్భంగా సచివాలయానికి విచ్చేసిన నీలేకనికి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు.

ఈ భేటీలో టాస్క్ ఫోర్స్‌కు పలు కీలక సూచనలు చేసిన చంద్రబాబు, నేటి తరం విద్యార్థులు, యువత ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరీక్షల విధానంలో మార్పులు రావాలని అన్నారు. విద్య కేవలం పరీక్షలు, మార్కులకే పరిమితం కాకూడదని, విద్యార్థులలో నైపుణ్యాలు, సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు.

విద్యార్థులపై ఒత్తిడి తగ్గాలి: మంత్రి లోకేశ్

ఈ సమావేశంలో పాల్గొన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, దేశవ్యాప్తంగా పరీక్షల విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని తగ్గించేలా పరీక్షల విధానాన్ని సరళీకరించాలని సూచించారు. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి విద్య, ఉద్యోగాల కోసం వెళ్లేటప్పుడు భాష, విద్యా విధానం, ధ్రువీకరణ పత్రాల పరంగా ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు జాతీయ స్థాయిలో సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ వినియోగం గురించి వివరిస్తూ, రాష్ట్రంలో 'డేటా లేక్' ద్వారా వివిధ రంగాల సమాచారాన్ని ఒకేచోట సమీకరించి, మెరుగైన పాలనా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.

పరీక్షల విధానంలో సమూల మార్పులే లక్ష్యం: నందన్ నీలేకని

అనంతరం టాస్క్ ఫోర్స్ చైర్మన్ నందన్ నీలేకని మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని



సమర్థంగా వినియోగించడంపై తాము ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను పటిష్టం చేయడం, డిజిటల్ ఫోరెన్సిక్స్ విభాగాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తున్నామని వివరించారు. ఈ సంస్కరణల రూపకల్పనలో భాగంగా తాము వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నామని, ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్కరణలపై అభిప్రాయాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికతను వినియోగించి అమలు చేస్తున్న విధానాలపై ఆయన ప్రత్యేక ఆసక్తిని వ్యక్తం చేశారు.

ఏపీలో 2,721 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ

నోటిఫికేషన్ విడుదల

నవంబర్ 11 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మొత్తం పోస్టుల్లో 2,111 స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు

స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లుగా 350, వివిధ సొసైటీల్లో మరో 260 ఖాళీలు

జిల్లాల వారీగా ఖాళీలు, అర్హతలపై పూర్తి వివరాలను వెల్లడించిన విద్యాశాఖ



ఏపీలో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన డీఎస్సీ-2026 (ఏపీటీఆర్‌టీ-2026) పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. అభ్యర్థుల నుంచి నవంబర్ 11వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రకటించింది. భర్తీ చేయనున్న మొత్తం 2,721 పోస్టుల్లో రెగ్యులర్ విభాగంలో అత్యధికంగా 2,111 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం 350 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని వివిధ సొసైటీల పాఠశాలల్లో సైతం పెద్ద సంఖ్యలో నియామకాలు చేపట్టనున్నారు. వివిధ సొసైటీల పరిధిలో మొత్తం 260 పోస్టులను భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ ఖాళీలలో ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ), ఫిజికల్ డైరెక్టర్లు (పీడీ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల (పీఈటీ) పోస్టులు ఉన్నాయి. జిల్లాల వారీగా, సబ్జెక్టుల వారీగా ఉన్న ఖాళీల వివరాలు, పోస్టులకు అవసరమైన విద్యార్హతలు, దరఖాస్తు రుసుము, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్‌ను పూర్తిగా చదివి, సూచించిన గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు

సర్వం సిద్ధం

ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

ఎన్నికలపై ఎస్ఈసీ సమీక్ష.. కీలక ఆదేశాలు

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం



ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం



వలస కార్మికులందరూ తిరిగి

రండి.. బెంగాల్ సీఎం పిలుపు

పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులు తిరిగి రావాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న వీబీ జీ రామ్ జీ పథకం కింద కార్మికులందరికీ 125 రోజుల పాటు కచ్చితంగా ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 'ఇప్పుడు వీబీ జీ రామ్ జీ పథకం అమలవుతోంది. దీని కింద కార్మికులకు కచ్చితంగా ఉపాధి కల్పిస్తాం. కాబట్టి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులంతా తిరిగి బెంగాల్‌కు రండి.

2



దీపావళి, హోలికి ఉచిత ఎల్పీజీ సిలిండర్లు: యోగి

ఓటర్ల జాబితాలో పేరులేని వారు

ఫాం 6 ద్వారా అప్లై చేసుకోవచ్చు: ఈసీ



2

ప్రత్యేక సమగ్ర నవరణ (సర్) ప్రక్రియ తర్వాత వల్లిష్ అయిన ఓటరు జాబితాలో పేరు కోల్పోయిన వారు ఫాం 6 ద్వారా కొత్తగా అప్లై చేసుకోవచ్చని ఎన్నికల సంఘం (ఈసీ)తెలిపింది. అలాంటి వారు అంతకుముందు ఓటర్లుగా నమోదై ఉన్నా కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈనెల 3న లేఖ రాసింది.

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు

వణికిపోతున్నారు: కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న పార్టీలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నంచులు మోసే పార్టీ అయితే,. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన నందర్భంగా ఆయన మాట్లాడారు.అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి నంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వక్కకు నెట్టేశారని ఆరోపించారు.

2



అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు

పొడిగింపు.. కేంద్రం కీలక నిర్ణయం

అగ్నిపథ్ పథకం కింద సైన్యంలో చేరిన అగ్నివీరులకు కేంద్ర ప్రభుత్వం కీలక వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే ఉన్న నాలుగేళ్ల సర్వీసుకు అదనంగా మరో రెండేళ్లు పొడిగించాలని నిర్ణయించింది. తొలి బ్యాచ్ అగ్నివీరుల పదవీకాలం ముగియనున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిర్ణయం ప్రకారం, శాశ్వత సైనికులుగా ఎంపిక కాని మిగిలిన 75 శాతం అగ్నివీరులకు మరో రెండేళ్లు పనిచేసే అవకాశం లభించనుంది.

2



కండక్టర్ ప్రవళిక కుటుంబానికి

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం: మంత్రి పొన్నం

2

వలస కార్మికులందరూ తిరిగి రండి.. బెంగాల్ సీఎం పిలుపు

ఇంటర్నెట్ డెస్క్

పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులు తిరిగి రావాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న వీబీ జీ రామ్ జీ పథకం కింద కార్మికులందరికీ 125 రోజుల పాటు కచ్చితంగా ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 'ఇప్పుడు వీబీ జీ రామ్ జీ పథకం అమలవుతోంది. దీని కింద కార్మికులకు కచ్చితంగా ఉపాధి కల్పిస్తాం. కాబట్టి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులంతా తిరిగి బెంగాల్‌కు రండి. సొంత రాష్ట్రంలో పని చేసుకుంటూ కుటుంబంతో కలిసి ఉండండి' అంటూ సువేందు అధికారి పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) పంచాయతీ శాఖ సమావేశానికి హాజరైన ఆయన.. వలస కార్మికుల కోసం ఈ పిలుపునిచ్చారు.పంచాయతీ శాఖ సమావేశంలో బెంగాల్ సీఎం మాట్లాడుతూ.. వీబీ జీ రామ్ జీ వథకంలో రాష్ట్రవ్యాప్తంగా 22 కోట్ల పనిదినాలను నమోదు చేసే దిశగా పనిచేస్తున్నామని అన్నారు. కేంద్రం ఇచ్చిన ఈ టార్గెట్‌ను తాము త్వరలోనే అందుకుంటామని ఆయన ధీమాగా చెప్పారు. అలాగే ఈ వథకం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.12,000 కోట్ల నిధులు కేటాయించాయని వివరించారు. ఇప్పటి వరకు బెంగాల్‌లో 65.62 లక్షల పని దినాలు నమోదు చేశామని వెల్లడించారు.

ఓటర్ల జాబితాలో పేరులేని వారు ఫాం 6 ద్వారా అప్లై చేసుకోవచ్చు: ఈసీ

ఇంటర్నెట్ డెస్క్

ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ తర్వాత పబ్లిష్ అయిన ఓటరు జాబితాలో పేరు కోల్పోయిన వారు ఫాం 6 ద్వారా కొత్తగా అప్లై చేసుకోవచ్చని ఎన్నికల సంఘం (ఈసీ)తెలిపింది. అలాంటి వారు అంతకుముందు ఓటర్లుగా నమోదై ఉన్నా కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈనెల 3న లేఖ రాసింది. ఫాం 6 ద్వారా కొత్తగా అప్లై చేసినా.. చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోబోమని, అలా దరఖాస్తు చేసినంతమాత్రాన తప్పుడు డిక్లరేషన్ ఇచ్చినట్లు కాదని ఈసీ వివరించింది. కాగా.. కొత్తగా విడుదల చేసిన ఓటరు జాబితాలో పలువురు ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయి. దీంతో అలాంటి వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి సందేహిస్తున్నారు. ఫాం 6 ద్వారా అప్లై చేస్తే తమను ఓటరు జాబితాలో మొదటిసారిగా చేరుస్తారన్న సందేహం వారిలో నెలకొంది. ఈ నేపథ్యంలో ఈసీ క్లారిటీ ఇచ్చింది.ఓటరు జాబితాలో పేరులేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని, ఇలా చేయడం వల్ల ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబోమని, వారు పాత ఓటర్లు అయి ఉన్నా కూడా ఇబ్బందులు ఉండవని ఈసీ స్పష్టం చేసింది. సెక్షన్ 31 కింద ఎలాంటి చర్యలు తీసుకోరాదని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, దరఖాస్తుదారులు మరో పార్లమెంటరీ నియోజకవర్గంలోగానీ, అసెంబ్లీ నియోజకవర్గంలో గానీ ఓటరుగా నమోదై ఉండకూడదని ఈసీ తెలిపింది. కాగా.. సర్ ప్రక్రియ తర్వాత విడుదల చేసిన ఓటర్ల జాబితాలో చాలా మంది ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని భారీగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఈసీ ఈ మేరకు ఒక క్లారిటీ ఇచ్చింది.

దీపావళి, హోలికి ఉచిత ఎల్పీజీ సిలిండర్లు: యోగి

ఇంటర్నెట్ డెస్క్

వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటినుంచే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద అర్హులైన పేద కుటుంబాలకు దీపావళి, హోలీ పండుగల సందర్భంగా ఒక్కో ఎల్పీజీ సిలిండర్‌ను ఉచితంగా అందిస్తామని ఆయన ప్రకటించారు. మంగళవారం రాష్ట్రంలో 1.89 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ రీఫిల్ సబ్సిడీ వంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. ఉజ్వల్ వథకం కింద అర్హులైన కుటుంబాలకు సిలిండర్ రీఫిల్ సబ్సిడీని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1,600 కోట్లు కేటాయించిందని వెల్లడించారు.ప్రస్తుతం గృహ వినియోగ (డొమెస్టిక్) ఎల్పీజీ సిలిండర్ ధర రూ.983.46గా ఉందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.335ను రాయితీగా అందిస్తోందని తెలిపారు. మిగిలిన రూ.648.55ను వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. పండుగల సందర్భంగా ఉచితంగా అందించే సిలిండర్ వల్ల పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని, ఆ డబ్బుతో దీపావళికి స్వీట్లు, దీపాలు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్యాస్ కనెక్షన్ పొందేందుకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, తమ ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించిందని యోగి వ్యాఖ్యానించారు. అలాగే ఈనెల 7న అయోధ్యలో నిర్వహించనున్న దీపోత్సవ్ కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. దీపోత్సవ్ ఏర్పాట్లను సమీక్షించేందుకు యోగి అయోధ్యను సందర్శించనున్నారు.

కరీంనగర్, వరంగల్ మధ్య 16 డీలక్స్ బస్సులు

హనుమకొండ: కరీంనగర్ నుంచి వరంగల్‌కు 16 డీలక్స్ నాన్‌స్టాప్ బస్సుల సేవలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ సర్వీస్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఉద యం 6 గంటల నుంచి



రాత్రి 10 గంటల వరకు ఈ బస్సులు రాకపోకలు సాగనున్నాయి. ఈ డీలక్స్ నాన్‌స్టాప్ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి వథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తించదు. సాధారణ బస్సులతో పోలిస్తే డీలక్స్ నాన్ స్టాప్ సర్వీసుల్లో ప్రయాణ సమయం తగ్గనుంది. డిపోలో 115 బస్సులు వరంగల్ -2 డిపో పరిధిలో ప్రస్తుతం కొత్త సర్వీస్‌లతో కలిపి మొత్తం 115 బస్సులు అందుబాటులో ఉన్నాయి.

సదర్ సమ్మేళనం అంటే యాదవుల తెలంగాణ ఆత్మగౌరవం

సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్

సదర్ నమ్మేళనం అంటే యాదవుల పండుగ మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మగౌరవం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు . 2026 నవంబర్ 4న హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ నమ్మేళనంలో చీఫ్ గెస్టుగా పాల్గొన్న సీఎం.. యాదవులందరికీ సదర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సదర్ అద్భుతమైన కార్యక్రమం అని కొనియాడారు. యాదవ సోదరుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సదర్ నమ్మేళనాన్ని





తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని ఈ నందర్భంగా సీఎం అన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించినట్లు చెప్పారు. తెలంగాణవార్తల నమీక్షహైదరాబాద్ అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకమని ఈ నందర్భంగా సీఎం కొనియాడారు. గోల్కొండ కోట గతంలో కొల్లకొండ కోట అని గుర్తు చేశారు. గోల్కొండ కోట, కాకతీయ రాజవంశం కాలం నాటి నుంచి హైదరాబాద్ అభివృద్ధిలో యాదవ రాజులు, యాదవ సోదరుల కృషి మరవరానిదని కొనియాడారు. చదువు, ఉద్యోగాలు, వ్యాపారాల కోసం దేశం నలుమూలల నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్కరినీ యాదవ సోదరులు కలుపుకొని పోయారని అన్నారు. కాలేజీ రోజుల నుంచే దీపావళి సమయంలో సదర్ వేడుకల వైభవాన్ని చూస్తున్నానని.. ఇది నగరానికి ఎంతో శోభనిస్తుందని కొనియాడారు. తేజస్వి యాదవ్, ధర్మేంద్ర యాదవ్, ఇతర నేతలకు కార్యక్రమం దిగ్విజయం చేసిన స్థానిక యాదవ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు పొడిగింపు.. కేంద్రం కీలక నిర్ణయం

నాలుగేళ్ల తర్వాత బయటకు వెళ్లాల్సిన 75 శాతం మందికి వెసులుబాటు

పొడిగింపు తర్వాతా శాశ్వత సర్వీసుకు అవకాశం

ప్రతిభ ఆధారంగా శాశ్వత నియామకాలు

రాత పరీక్ష తర్వాతే శారీరక పరీక్ష.. నైపుణ్య ధ్రువపత్రాలు

తొలి బ్యాచ్ సర్వీసు గడువు డిసెంబరులో ముగింపు

అగ్నిపథ్ వథకం కింద సైన్యంలో చేరిన అగ్నివీరులకు కేంద్ర ప్రభుత్వం కీలక వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే ఉన్న నాలుగేళ్ల సర్వీసుకు అదనంగా మరో రెండేళ్లు పొడిగించాలని నిర్ణయించింది. తొలి బ్యాచ్ అగ్నివీరుల పదవీకాలం ముగియనున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ నిర్ణయం ప్రకారం, నాలుగేళ్ల సేవ తర్వాత సాధారణ విధానంలో శాశ్వత సైనికులుగా ఎంపిక కాని మిగిలిన 75 శాతం అగ్నివీరులకు మరో రెండేళు పనిచేసే అవకాశం లభించనుంది. ఈ పొడిగించిన సేవ పూర్తయ్యాక కూడా ప్రతిభ ఆధారంగా సాధారణ సైనిక విభాగంలో చేరేందుకు అవకాశం కల్పిస్తామని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి వెల్లడించారు.అగ్నిపథ్ వథకం 2022లో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ వథకం కింద సైన్యం, నౌకాదళం, వాయుసేనల్లో నాలుగేళ్ల కాలానికి నియామకాలు చేపడుతున్నారు. ఈ గడువు ముగిసిన తర్వాత ప్రతి బ్యాచ్‌లో గరిష్ఠంగా 25 శాతం మందిని ప్రతిభ, సైనిక దళాల అవసరాల ఆధారంగా సాధారణ సర్వీసులో కొనసాగించే అవకాశం ఉంది. మిగిలినవారు విధుల నుంచి వైదొలగాల్సి వచ్చేది. తాజా నిర్ణయంతో వారికి అదనపు సేవా అవకాశం లభించనుంది. నియామక ప్రక్రియలోనూ మార్పులు ప్రకటించారు. ఇకపై శారీరక పరీక్షకు ముందుగా రాత పరీక్ష నిర్వహించనున్నారు. సైన్యంలో పనిచేసిన సమయంలో అగ్నివీరులు పొందిన శిక్షణ, నైపుణ్యాలను గుర్తిస్తూ ధ్రువపత్రాలు కూడా అందించనున్నారు. తొలి బ్యాచ్‌లో సుమారు 18 వేల మంది అగ్నివీరుల నాలుగేళ్ల సర్వీసు గడువు 2026 డిసెంబరులో ముగియనుండటంతో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు: కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న పార్టీలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచందర్‌రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు.అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయారని, రాష్ట్రానికి ఏం ఇచ్చారని కేటీఆర్ నిలదీశారు. ఒక్క మెట్రో ప్రాజెక్టు, జాతీయ ప్రాజెక్టు లేదా విద్యాసంస్థనైనా మంజూరు చేశారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసమే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెడుతూ ఆయన 'ఈఎంఐ ముఖ్యమంత్రి'గా మారిపోయారని ఎద్దేవా చేశారు. అడవులు నరికే వీరప్పన్‌ను అటవీశాఖ మంత్రిని చేసినట్లుగా.. భూములు అమ్మే బ్రోకర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే ఎలా ఉంటుందో అలా ఉందని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం: మంత్రి పొన్నం

ప్రయాణికురాలి దాడిలో గాయపడిన మహిళా కండక్టర్ ప్రవళిక మృతి

మృతురాలి తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పొన్నం హామీ

ఉస్మానియా మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి నివాళి అర్పించిన మంత్రి



ప్రయాణికురాలి దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన టీజీఎన్ఆర్టీసీ మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ఆర్టీసీ తరపున కలిపి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆనువత్రి మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ నందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రవళిక కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్టగూడెం వద్ద అక్టోబర్ 25న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. టికెట్ డబ్బుల చిల్లర విషయమై ప్రయాణికురాలు మౌనికతో జరిగిన గొడవలో... ప్రవళికను కదులుతున్న బస్సు నుంచి కిందకు తోసేయడంతో ఆమె వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. పది రోజులుగా ఆనువత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆమె కన్నుమూశారు. ఈ ఘటనపై ఇప్పటికే నిందితురాలైన ప్రయాణికురాలిని పోలీసులు అదువులోకి తీసుకున్నారు.

సింగరేణి డిస్మిస్డ్ ఉద్యోగులకు మరో అవకాశం

కాకతీయఖని(భూపాలవల్లి):

భూపాలపల్లి సింగరేణి ఏరియాలో డిస్మిస్డ్ ఉద్యోగులకు సంస్థ మరో అవకాశం కల్పించిందని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గైర్హాజరు కారణంగా 2023 నుంచి 2025 మధ్య విధుల నుంచి తొలగింపునకు గురైన వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు సంస్థ సిద్ధమైనట్లు పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించిందని తెలిపారు.ఇందుకు హైపవర్ కమిటీ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. 2026 ఏప్రిల్ నాటికి 46ఏళ్ల వయసు కలిగి ఉండటంతో పాటు గత ఐదేళ్లలో ఏవైనా రెండేళ్లలో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ వునఃనియామకానికి అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు వైద్యపరంగా ఫిట్‌గా ఉండా లలని, ఈనెల 14లోగా దరఖాస్తులు నమర్పించాలని సూచించారు.

బ్రాహ్మణ సమాఖ్య నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా
నరసింహమూర్తి ప్రమాణ స్వీకారం.

జిల్లా బ్రాహ్మణ సమాఖ్య అభివృద్ధికి కృషి చేస్తా: జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల



ప్రాంగణంలో ఉన్న వివేకానంద ఆడిటోరియంలో జిల్లా అధ్యక్షుడిగా పి. నరసింహమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహమూర్తితో పాటు రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యవర్గ సభ్యులు సంస్థ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బ్రాహ్మణ సమైక్య రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు నరసింహమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేస్తూ, రాష్ట్ర కార్యవర్గం మార్గదర్శకత్వంలో సమన్వయంతో ముందుకు సాగుతానని జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి తెలిపారు.ం

నంద్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా డా. పి బాబాన్ ఘన విజయం శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ ఎం డి ఫిరోజ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన డా. పి. బాబాన్ గారు 8,407 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి ఛైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల మద్దతుతో సాధించిన ఈ విజయానికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో నంద్యాల అభివృద్ధి కై కృషి చెయ్యాలని కోరారు.



బాల్య వివాహ ముక్త్ భారత్

- బాల్య వివాహాల అరికట్టాల్సిన బాధ్యత మన అందరిదీ - జిల్లా బాలల సంరక్షణ అధికారి కె. శ్రీనివాస్, డోన్ ఐసిడిఎస్ సీడీపీఓ శంషాద్ బేగం

పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి నవంబర్ 4 :-- జిల్లా కలెక్టర్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి గారి ఆదేశాల మేరకు బాల్య వివాహ ముక్త్ భారత్ 100



రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం బేతంచెర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో అవగాహనకార్యక్రమం నిర్వహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఐసీడీస్ సూపర్వైజర్ రాధమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల హక్కులు – 1. జీవించే హక్కు, 2. రక్షణ హక్కు,3. అభివృద్ధి హక్కు, 4. భాగస్వామ్య హక్కుల గురించి వివరించారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, ఉమెన్ హెల్ప్ లైన్ 181 కి కాల్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.సీడీపీఓ శంషాద్ బేగం మాట్లాడుతూ బాలికలు ప్రలోభాలకు లొంగకుండా బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. సూపర్వైజర్ రాధమ్మ అపరిచితుల పట్ల జాగ్రత్త, వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, ఏ డబ్ల్యు డబ్ల్యు లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసిన మేయర్
గా విజయం సాధించిన విజయ ప్రత్యూష



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా విజయం సాధించిన బొల్లెద్దుల విజయ ప్రత్యూష ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు...నగరంలో ని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసిన ప్రత్యూష , ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించిన ఎంపీ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు...ఈ సందర్భంగా నగర అభివృద్ధి, భకవిష్యత్తు కార్యాచరణ పై ఇరువురు చర్చించారు...

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలిలి.

● పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు, సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు. ● సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా. ● ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు. ● సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నవంబర్ 5 తేదీన నిర్వహించనున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు ఏర్పాట్లను పగుడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. బుధవారం అమరావతిలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పాల్గొన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జడ్పిటిసి, వసతులు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్



ఎంపీటీసీ స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం ఏర్పాటు చేసి, నిర్దేశిత ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు పూర్తి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన కనీస మౌలిక ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేపట్టాలని తెలిపారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

నంద్యాల జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం.

● నవంబర్ 5 తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్. ● జిల్లాలో 10,61,817 మంది ఓటర్లు.. 1,238 పోలింగ్ కేంద్రాలు. ● నవంబర్ 7న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు. ● సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా. ● జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో రెండో విడత గ్రామీణ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్:

రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సవరించిన షెడ్యూల్ మేరకు నవంబర్ 5వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందనీ, ఏదైనా కారణంతో పునఃపోలింగ్ అవసరమైతే నవంబర్ 6వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని అన్నారు. నవంబర్ 7వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందినీ, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో ఎన్నికల గణాంకాలు:

నంద్యాల జిల్లాలో మొత్తం 4 రెవెన్యూ డివిజన్లు, 28 మండలాలు ఉన్నాయి. జిల్లాలో 28 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, 20 స్థానాలకు ఎన్నికలు, ఎంపీటీసీ స్థానాలు మొత్తం 377 కాగా, 224 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి అని అన్నారు. జిల్లావ్యాప్తంగా పురుషులు, మహిళలు, ఇతరులు కలిపి మొత్తం 10,61,817 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారనీ అన్నారు. ఇందుకోసం 1,238 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.



ఎన్నికలు నిష్పక్షపాతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలింగ్ ప్రాంతాలు, కేంద్రాలను వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సామగ్రి, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ తదితర ఏర్పాట్లు చేపట్టాలనీ తెలిపారు.

అతి సమస్యాత్మక ప్రాంతాలు

193, పోలింగ్ కేంద్రాలు 73 సమస్యాత్మక ప్రాంతాలు 129, పోలింగ్ కేంద్రాలు 281

సాధారణ ప్రాంతాలు 170, పోలింగ్ కేంద్రాలు 329.

శాంతిభద్రతల పరిరక్షణకు తగిన పోలీసు బలగాలను ఏర్పాటు చేయలన్నారు. మైక్రో అబ్జర్వర్లు, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ ఏర్పాట్లు చేపట్టాలనీ, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

డ్రై డే అమలు:

ఎన్నికల నిబంధనల్లో భాగంగా సంబంధిత గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల నిషేధ కాలంలో మద్యం విక్రయాలను నిలిపివేయలన్నారు. నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 5వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు డ్రై డే అమల్లో ఉంటుందన్నారు.

ఈ నిషేధం నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్ మున్సిపాలిటీలు, బేతంచెర్ల నగర పంచాయతీ ప్రాంతాలు మినహా మిగిలిన జిల్లా గ్రామీణ ప్రాంతాలకు వర్తిస్తుంది. సంబంధిత ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలని ఆదేశించారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాలు:

నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కోసం జిల్లాలో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

1 వైపీపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్, ఆళ్లగడ్డ.

2. ఈఎస్సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నంద్యాల.

3.కేంద్రీయ విద్యాలయ, ఐటీఐ క్యాంపస్, డోన్.

4.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందికొట్కూరు.

5.పీఎస్ అండ్ కేవీఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ/జూనియర్ కళాశాల, బొమ్మలసత్రం, నంద్యాల.

6.ప్రభుత్వ హైస్కూల్, ఆత్మకూరు.

ఓటర్లందరూ తమ విలువైన ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల సజావుగా జరిగేలా చూడాలన్నారు.

బాలా అకాడమి రవీంద్ర హై స్కూల్

చిన్నారులచే ఆకుపచ్చ కలర్ ఆక్టివిటి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. బాలా అకాడమీ రవీంద్ర హై స్కూల్ యందు ఈ రోజు ఆకుపచ్చ కలర్ ఆక్టివిటిని నిర్వహించారు. విద్యార్థులు ఆకుపచ్చ దుస్తులు ధరించి, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు మరియు బొమ్మలు తెచ్చి అలంకరించారు. ద్రాక్ష, మిరప, బెండకాయ, వంకాయ, దోసకాయ మాస్క్ లు అలంకరించుకున్నారు. చిన్నారులు నీలిరంగు మరియు పసుపు పచ్చరంగు కలిపి ఆకుపచ్చ రంగును తయారుచేశారు. ప్రకృతిలో ఎక్కడ చూసిన పచ్చదనమే కనిపిస్తుంది. రామచిలుకలు, సీతాకోక చిలుకలు, పచ్చికబయళ్ళు(గార్డెన్) చెట్లు, గాజులు ఇలా ఎన్నో ఆకుపచ్చ రంగులో ఉంటాయని చిన్నారులు తెలుసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ రవీంద్రనాథ్ మరియు కరస్పాండెంట్ మాధవీలత మరియు ప్రిన్సిపాల్ కాంతికిరణాలు కళ్ళకు చలువ చేస్తాయి అని



నరేష్ కుమార్ మరియు కోఆర్డినేటర్ ముజీబ్ బాష మాట్లాడుతూ జాతీయ జెండాలోని ఆకుపచ్చరంగు పంట పొలాలకు ప్రతీక. ఈ రంగు ఎదుగుదలకు నిలకడకు గుర్తు.

ఆకుపచ్చ రంగు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది. ఆకుపచ్చ రంగు నుండి వచ్చే తెలిపారు. ఈ రంగు ఎన్నో వ్యాధులను అరికడుతుంది. మన పర్యావరణాన్ని కాపాడేశక్తి కూడ ఆకుపచ్చ రంగుకు ఉంటుందని మన ప్రకృతే మనకు చెబుతుందని తెలిపారు. దాని వలననే మనము మొక్కలను ఎక్కువగా నాటడం జరగాలని అన్నారు. దీనిని పురస్కరించుకొని పాఠశాల యందు చిన్నారులకు చెట్లను నాటి వాటిని సంరక్షించడం తెలియాలని వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొక్కలు జీవకోటికి అత్యంత అవసరమైన ప్రాణవాయువుని అందించడంలో సహకరిస్తాయి అని తెలిపారు. కావున పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు.

ఎన్నికలకు భారీగా పోలీసు బందోబస్తు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు గ్రామాలలో భారీ బందోబస్తు అక్టోబర్ 4 బండి ఆత్మకూరు ఏర్పాటు చేస్తున్నారు



మండలంలో గురువారం జరగనున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ సుస్మితా రంగనాథన్ ఉత్తర్వుల మేరకు, 52 మంది సాధారణ పోలీసులు 20 మంది హోంగార్డులు 18 మంది మహిళా పోలీసులు, ఎన్నికల బందోబస్తులో విధులను నిర్వహించనున్నారు. వీరితోపాటు , ఎన్సీపీ స్టూడెంట్లు, ఫారెస్ట్ సిబ్బంది తో పాటు, పదవీ విరమణ పొందిన 47 మంది ఉద్యోగస్తుల సేవలను కూడా వినియోగించుకోనున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ముగ్గురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ముగ్గురు ఎస్ఐలు ఎన్నికలను పర్యవేక్షించనున్నారు. గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరగకుండా గొడవలు సృష్టించే వ్యక్తులను గుర్తించి అటువంటి వారిపై మండలంలో 300కు పైగా బైండోవర్ కేసులను నమోదు చేశారు. మండలంలో సంత జూటూరు ఈర్ణపాడు, భోజనం, కడమల కాల్వ, లింగాపురం, సింగవరం గ్రామాలను సమస్యాతక గ్రామాలుగా గుర్తించారు. ఈ గ్రామాలలో ప్రత్యేకంగా అదనపు బలగాలను ఏర్పాటు చేసే పనులకు పోలీసు శాఖ పూనుకొంటూ ఉంది. ఎన్నికల బందోబస్తులో పాల్గొనడానికి వచ్చిన పోలీసులు ఫారెస్టు సిబ్బంది, ఎన్ సి డి స్టూడెంట్ లతో ఎస్ఐ జగన్మోహన్ బుధవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి గ్రామాలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా, సిబ్బంది సమయస్ఫూర్తితో ఓర్పుతో విధులు నిర్వహించాలని వారికి సూచనలు చేశారు. గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని పార్టీల వారు పూర్తిగా సహకరించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తూ ఉంది. పోలింగ్ బూతుల వద్ద, ఇతర ప్రదేశాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా తిరగడం నిషిద్ధం. ఏ ఎస్ పి సుస్మిత రంగనాథన్ పర్యవేక్షణలో ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. సాధారణ పౌరులకు భద్రత కల్పించి వారు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

స్థానిక' ఎన్నికలపోరుకు సామాగ్రితో కదిలిన సిబ్బంది

- ఏడు స్థానాల్లో ఎంపీటీసీ ఎన్నికలు
- 20,459 మంది ఓటు హక్కును వినియోగించుకోన్న ఓటర్లు,
- ఎన్నికల సామాగ్రితో విధులకు సిద్ధంగా పీఓ, ఏపీకలు
- బాలెట్బాక్సులతో కదిలిన ఎన్నిల సిబ్బంది
- ఎన్నికల విధులపట్ల పోలీసులకు సూచనలు చేస్తున్న ఎస్ఐ వరప్రసాద్



దొర్నిపాడు నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్ జెడ్పీటీసీ, 7 ఎంపీటీసీల ఎన్నికలుగురువారం జరుగుతున్న సందర్భంగా పల్లెపోరుకు ఎన్నికల సామాగ్రితో పీఓ, ఏపీఓ, ఓపీఓలు 120 మంది బుధవారం పయనం ఎన్నికల విధులను ఎలాంటి



అయ్యారు.దొర్నిపాడుమండలంలోని,అమ్మిరెడ్డినగరం,చాకరాజువేముల,దొర్నిపాడు.గుండుపాపల, క్రిష్టిపాడు. రామచంద్రాపురం, డబ్ల్యూ గోవిందిన్నె ఎంపీటీసీ స్థానాలకు ఏర్పాటు బస్సుల్లో ఎన్నిక ల సామాగ్రి, బ్యాలెట్ బ్యాక్సులతో బయలు దేరారు. జోనల్ ఆఫీసర్లకుగా ఎంఈఓ మనోహర్రెడ్డి, ఏఓ ప్రమీల, ఏపీఎంబాబులనునియమించారు. పక్షపాతంలేకుండానిష్పక్షపాతంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారినాగరాజు సూచించారు. కార్యక్రంలో ఎఆర్ఓలు సావిత్రి, సుభద్ర, డిప్యూటీ ఎంపీటీడీఓలు శివప్రసాద్. చంద్రమౌళి ఎస్సై వరప్రసాద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరు మండలంలో

-42 పోలింగ్ కేంద్రాలు - 260 మంది పోలింగ్ సిబ్బంది

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 4 : నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలంలో





ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి లీలావతి వెల్లడించారు. గురువారంనిర్వహించనున్న పోలింగ్కు సంబంధించి అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారని తెలిపారు. మండల పరిధిలో మొత్తం 38,380 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు. వీరిలో 19,664 మంది మహిళా ఓటర్లు, 18,711 మంది పురుష ఓటర్లు, ఐదుగురు ఇతర ఓటర్లు ఉన్నట్లు వివరించారు.మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మొత్తం 42 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్వో తెలిపారు. ఎన్నికల నిర్వహణను సులభతరం చేయడంతో పాటు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు మండలాన్ని మూడు జోన్లుగా విభజించినట్లు చెప్పారు. ఎన్నికల విధుల నిర్వహణ కోసం మొత్తం 260 మంది సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు.పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని పంచాయతీ సిబ్బందికి ఇదివరకే ఆదేశాలు జారీచేశారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్వో లీలావతి లింగాపురం, జీసీ పాలెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను స్వయంగా తనిఖీ చేశారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు.

వివాహ ముహూర్త వేడుకకు హాజరయిన బీసీ ఇందిరా రెడ్డి

బనగానపల్లె, నవంబర్ 4,పల్లెవెలుగు బనగానపల్లె మండలం నందివర్గం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీ.శే., గాండ్ల పెద్ద ఈశ్వరయ్య



(మాజీ వి ఆర్ ఓ) గారి మనుమరాలి వివాహ ముహూర్త వేడుకకు హాజరై కాబోయే నూతన వధువును ఆశీర్వదించిన బీసీ ఇందిరా రెడ్డి ...

మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ. 32.16 లక్షలు

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్య క్షేత్రంలో హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 46 రోజులకు గాను హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల



ద్వారా దేవస్థానానికి రూ.32,16,543 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి రెడ్డి తెలిపారు. ఆలయాల ద్వారా రూ.31,78,527 లక్షలు, అన్నప్రసాదం రూ.24,563 వేలు, గో సంరక్షణ ద్వారా రూ.13,453 వేలు వచ్చిందన్నారు. అలాగే అమెరికా 5 యూఎస్ డాలర్లు, శ్రీలంకు సంబంధించిన రూ.600 లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఏఈవో మధు, పర్యవేక్షకులు నీలకంఠేశ్వర రాజు,సుబ్బారెడ్డి,సిబ్బంది, ఏజెన్సీ వర్కర్లు, పలు జిల్లాల సేవా సంస్థల ప్రతినిధులు, సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ఆహారంతో ఆరోగ్యవంతమైన జీవనం

బనగానపల్లె, నవంబర్ 4,పల్లెవెలుగు చిరుధాన్యాల ఆహారంతో ఆరోగ్యవంతమైన జీవనాన్ని



సాగించవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నీతమ్మ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా చిరుధాన్యాల ప్రదర్శన, ఆహార వృథా నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాల ప్రదర్శన, సంప్రదాయ వంటకాల స్టాళ్లను ఏర్పాటు చేశారు. రాగులు, జొన్నలు, సజ్జలు తదితర చిరుధాన్యాలతో తయారుచేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీతమ్మ మాట్లాడుతూ చిరుధాన్యాల లో పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. చిరుధాన్యాలను అధికంగా వాడడంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవనం సాగించవచ్చు అన్నారు. స్థానికంగా లభించే ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిదన్నారు. ఆహార వృథాను నివారించాలని, ఆహార పదార్థాలను బాధ్యతాయుతంగా వినియోగించాలన్నారు. మిగిలిపోయిన ఆహార వ్యర్థాలను ఉపయోగించి సేంద్రియ కంపోస్టు తయారుచేసే విధానాలను విద్యార్థులకు వివరించారు. ఆహార వృథాను తగ్గించడం, చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించడం, సంప్రదాయ ఆహారపు అలవాట్లను పరిరక్షించడం, పర్యావరణహితమైన జీవనశైలిని అలవర్చుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు .

కార్తీక మాస సేవలో మార్కెట్ ప్రసాద్ ఉదారత.



నెల రోజుల పాటు దేవస్థానానికి ఉచిత కూరగాయల వితరణ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. కార్తీక మాస మహోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం దేవస్థానం చైర్మన్ సి. చలం బాబు మార్కెట్ ప్రసాద్కు అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రసాద్ కార్తీక మాసం నెల రోజుల పాటు దేవస్థానానికి ఉచితంగా కూరగాయలు వితరణ చేయనున్నట్లు తెలిపారు. దేవస్థానానికి తన వంతు సహకారం అందిస్తూ నెల రోజుల పాటు కూరగాయలను ఉచితంగా అందించేందుకు ముందుకొచ్చిన మార్కెట్ ప్రసాద్ సేవాభావాన్ని దేవస్థానం చైర్మన్ అభినందించారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చూడండి

దొర్నిపాడునవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలో గురువారంజడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికలు జరుగుతుందన్న విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బందికి సలహాలు సూచనలను విద్యుత్ ఏ డి ఈ సతీష్ కుమార్ రెడ్డి సూచించారు,గురువారం దొర్నిపాడు విద్యుత్ కేంద్రము నందు మండలంలో పనిచేసే విద్యుత్ సిబ్బందిత సమావేశపరిచి స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది అప్రమత్తంగా ఉండి విద్యుత్ అంతరాయం లేకుండా చూడడంతో పాటు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో లైవ్ ఇన్స్పెక్టర్ కుక్కలయ్య విద్యు సిబ్బంది పాల్గొన్నారు



సమష్టి కృషితోనే మున్సిపల్ ఎన్నికల్లో విజయం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ పరమహంస

గెలుపొందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు ఘన సన్మానం

రానున్న జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికల్లోనూ విజయపరంపర కొనసాగించాలి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కూటమి నాయకుల సమష్టి కృషి, కార్యకర్తల అంకితభావం



మరియు ప్రజల ఆశీర్వాదంతోనే జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించారని బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ పరమహంస స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ ప్రజాప్రతినిధులను బుధవారం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆయన ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గూడూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతా బాయ్, 16వ వార్డు కౌన్సిలర్ అంబమ్మ, కర్నూలు నగరపాలక సంస్థ (ఖవీజ) 18వ వార్డు కార్పొరేటర్ కాశీ విశ్వనాథ్, 34వ వార్డు కార్పొరేటర్ చింతలపల్లి రామకృష్ణ, 44వ వార్డు కార్పొరేటర్ రమాదేవిలను పార్టీ ముఖ్య నేతలు, పదాధికారులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.అనంతరం రామకృష్ణ పరమహంస మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కూటమి శ్రేణులకు, బీజేపీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డులను అభివృద్ధి పథంలో నడిపించాలని విజేతలకు సూచించారు. ఇదే జోరుతో రేపు జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయదుందుభి మోగిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లోనూ జిల్లాలోని ప్రతి గ్రామంలో పోటీ చేసి బీజేపీ విజయకేతనం ఎగురవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లోనూ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి విజయపరంపరను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కేశవరెడ్డి పాఠశాలలో ఘనంగా జోనల్ క్రీడోత్సవాలు

ఉత్సాహంగా పాల్గొన్న 7 బ్రాంచ్‌ల విద్యార్థులు

ఆకట్టుకున్న మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక ప్రదర్శనలు

చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం: సంస్థ చైర్మన్ ఎన్. కేశవరెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలోని కేశవరెడ్డి పాఠశాలల జోనల్ స్థాయి క్రీడోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ క్రీడా సంబరాల్లో నగర



పరిధిలోని 7 బ్రాంచ్‌లకు చెందిన 3వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్. కేశవరెడ్డికి విద్యార్థులు నృత్య గీతాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వినాయకుడు, సరస్వతీ దేవి, లక్ష్మీదేవిల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి క్రీడోత్సవాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

కార్యక్రమంలో భాగంగా 150 మంది విద్యార్థులు ప్రదర్శించిన 'జయహో' నృత్యం, 'దశావతారాల' నృత్య రూపకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దాదాపు 500 మంది విద్యార్థులతో నిర్వహించిన కవాతు (మార్చ్ ఫాస్ట్) మైదానంలో చూపరులను విశేషంగా అలరించింది.

క్రీడలతోనే సమగ్ర వికాసం: ఈ సందర్భంగా ఎన్. కేశవరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యతో సమానంగా ఆటలకూ ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించే ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, పీఈటీలు మరియు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యవంతమైన జీవనం



బనగానపల్లె, నవంబర్ 4, పల్లెవెలుగు చిరుధాన్యాలతో ఆరోగ్యవంతమైన జీవన సాగించవచ్చని డాక్టర్ మురళి పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ మెయిన్ గేటు వద్ద బ్రిక్స్ సుస్థిర జీవన శైలి – 2026 వారోత్సవాల సందర్భంగా ఆర్టీసీ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ మురళీ మాట్లాడుతూ ఆహార, ఆరోగ్య జీవనశైలి లైఫ్ స్టైల్ గురించి వివరించారు.పౌష్టిక ఆహారం తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలన్నారు. మిల్లెట్స్ ఆహార ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి సూపర్నెంట్ వెంకటన్న, ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి.

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ .

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. రేపు జరగనున్న



జడ్పీటిసి/ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో నంద్యాల జిల్లాలోని గోస్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోస్పాడు, జిల్లెల్ల, చింతకుంట్ల తదితర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ స్వయంగా క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు అధికారులు సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో క్రమశిక్షణతో, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎన్నికల అధికారులతో సమన్వయంగా పనిచేయాలని, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌కు సురక్షితంగా చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వయోవృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులకు అవసరమైన సహకారం అందిస్తూ ప్రతి ఓటరు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రత కల్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి నిషేధిత వస్తువులు తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని స్పష్టం చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నిబంధనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎం



సి సి) తప్పనిసరిగా పాటించాలని, పోలీస్ యాక్ట్-30, బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్-163 నిబంధనలను ఉల్లంఘించరాదని, గుంపులుగా గుమిగూడడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, సోషల్ మీడియాలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా 112 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

సుస్థిర ఆహార విధానాలతోనే పర్యావరణ పరిరక్షణ

ఘనంగా బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి విస్తృత ప్రచారం

పరిశ్రమలు, వసతిగృహాల్లో ప్రతిజ్ఞ, మొక్కలు నాటే కార్యక్రమం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పర్యావరణ హితమైన, సుస్థిర ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ జీవనశైలిలో భాగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ూూూజదీ) అధికారులు పిలుపునిచ్చారు. బ్రిక్స్ (దీ=xజూ) సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా బుధవారం "సుస్థిర ఆహార వ్యవస్థలను అలవరచుకోండి" (ూూశీజూ్ూబర్ఝుఅఖుఎశ్రీవ ఖీశీశీఽ ూఎర్వఎం) అనే ఇతివృత్తంతో కర్నూలు ప్రాంతీయ కార్యాలయం, జోనల్ కార్యాలయం-కమ్-ల్యాబొరేటరీ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లావ్యాప్తంగా పలు చైతన్య కార్యక్రమాలు, మొక్కలు నాటే డ్రైవ్ మరియు ప్రతిజ్ఞా స్వీకారాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చాబోలు గ్రామంలోని మిస్సర్స్ మిబుల్స్ ఫుడ్ ప్రొడక్ట్స్, కర్నూలు జిల్లా కాల్వ గ్రామంలోని ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్, ఉల్లిందకొండ పరిధిలోని రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ పరిశ్రమలలో ప్రత్యేక సదస్సులు నిర్వహించారు. మిబుల్స్ ఫుడ్స్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ.. చిరుధాన్యాలు (మిల్లెట్స్) పర్యావరణానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'శ్రీ అన్న' ఆశయాలకు అనుగుణంగా స్థానిక, చిరుధాన్యాల ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాల్లో ఏపీపీసీబీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, జోనల్ లాబొరేటరీ జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ జి. నరసింహులు, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్లు ఎం. రాజేష్, టి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆహార వృథాను అరికట్టడం, సేంద్రీయ వ్యవసాయం, కంపోస్టింగ్ మరియు స్థానిక ఆహార వినియోగంపై కార్మికులకు, పరిశ్రమల యాజమాన్యాలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిశ్రమల ఆవరణల్లో మొక్కలు నాటారు.

విద్యార్థులకు పోటీలు – చిరుధాన్యాల భోజనం

ఈ వారోత్సవాలలో భాగంగా కర్నూలులోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ మరియు ఆనంద నిలయం అనాథాశ్రమ విద్యార్థులకు 'సుస్థిర ఆహార వ్యవస్థలు' అంశంపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అలాగే ప్రధాన పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు (ఎజఖీం), కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయ సిబ్బందికి చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహార భోజన విందును ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ 'లైఫ్' (ూఅఖీజు – ూఅటవర్ఎశ్రీవ టశీతీ జుఅజఅతీశీఅఎవత్) స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అధికారులు కోరారు.

మురసు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రహదారుల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు

బనగానపల్లె, నవంబర్ 4,పల్లెవెలుగు మురసు



తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా రహదారులపై పడిపోయిన చెట్ల తొలగింపు, ట్రాఫిక్ పునరుద్ధరణ, దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మతులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన జిల్లా రహదారులు, రాష్ట్ర రహదారులకు సంబంధించి మొత్తం 162.841 కిలోమీటర్ల మేర రహదారి ఉపరితలం దెబ్బతిన్నట్లు మంత్రి వెల్లడించారు. రెండు చోట్ల స్కార్స్, నాలుగు చోట్ల రోడ్డు కోతలు, ఐదు కల్వర్టు సంబంధిత పనులు దెబ్బతిన్నట్లు తెలిపారు.

తుఫాన్ ప్రభావంతో 201 చెట్లు నేలకూలగా, అధికారులు తక్షణమే స్పందించి మొత్తం 201 చెట్లను తొలగించినట్లు చెప్పారు. వివిధ ప్రాంతాల్లో 73 చోట్ల ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడగా, ఇప్పటికే 34 చోట్ల రాకపోకలను పునరుద్ధరించినట్లు వివరించారు. మిగిలిన ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ పునరుద్ధరణకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

జిల్లాల వారీగా పరిశీలిస్తే ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లాలో 66.600 కి.మీ., ఎన్ టి ఆర్ జిల్లాలో 52.683 కి.మీ., పశ్చిమ గోదావరి జిల్లాలో 38.572 కి.మీ., ప్రకాశం జిల్లాలో 3.600 కి.మీ., పల్నాడు జిల్లాలో 1.386 కి.మీ. మేర రహదారులు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.

దెబ్బతిన్న రహదారుల తాత్కాలిక, శాశ్వత మరమ్మతుల కోసం మొత్తం రూ.143.36 కోట్ల నిధులు అవసరమవుతాయని ప్రాథమికంగా అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో తాత్కాలిక మరమ్మతులకు రూ.16.66 కోట్లు, శాశ్వత మరమ్మతులకు రూ.126.70 కోట్లు అవసరమని వివరించారు.

తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ఆర్ అండ్ బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ దెబ్బతిన్న రహదారుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రహదారుల పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ప్రజలకు రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో పునరుద్ధరించే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, సీనియర్ నేత గౌరు వెంకటరెడ్డి పిలుపు
మారుతీనగర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించిన 21 మంది కూటమి కార్పొరేటర్లు
ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వార్డుల సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.

కల్లూరు అర్బన్ పరిధిలో కూటమి తరఫున ఘన విజయం సాధించిన 21 మంది కార్పొరేటర్లు బుధవారం మారుతీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరు దంపతులను, టీడీపీ యువనేత గౌరు జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజేతలకు పార్టీ నాయకులు శాలువాలు కప్పి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి ఫలాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్పొరేటర్లపైనే ఉందన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా ప్రతినిధులుగా ఆదర్శంగా నిలవాలని సూచించారు. వార్డుల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విపత్తుల నష్టాలను తగ్గించడం కోసం....

సముద్రంలో భూకంపాలు రావడం, వాల్కనో విస్ఫోటనాలు జరగడం, కొండచరియలు విరిగిపడడం, అగ్నిపర్వతాలు బద్దలు కావడం, ఉల్కాపాతం ఉద్భవించడం లాంటి విపత్తులు సంభవించినపుడు సముద్రపు అలలు నోళ్లు తెరుచుకొని ఉవ్వెత్తున 100 అడుగుల ఎత్తు వరకు ఎగిసిపడుతూ, గంటకు 800 కిమీ వేగంతో రాకాసి అలలు ప్రయాణిస్తూ, తీర ప్రాంత జనావాసాలను మహా విపత్తు ముంచేయడమనే సునామీ అని అంటాం. 26 డిసెంబర్ 2004 తొలి సారి హిందూ మహాసముద్రంలో భూకంపం రావడంతో ప్రపంచ చరిత్రలో ఓ అత్యంత విధ్వంసకర సునామీ రావడం, 14 దేశాలకు చెందిన 2,83,000 మందిని పొట్టన పెట్టుకోవడం చూసాం. అక్టోబర్ 2026లో 'అర్నాబ్', నవంబర్ 2026లో 'మురసు' పేర్లతో తుఫాన్ల దుష్ప్రభావాన్ని కూడా నేడు చవిచూస్తున్నాం.

భవిష్యత్తు తరాలను సన్నద్ధం చేద్దాం: సునామీ అనబడే జపానీస్ పదానికి "హార్బర్ కెరటం" అని అర్థం. పసిఫిక్ మహాసముద్రంలో "రింగ్ ఆఫ్ ఫైర్" కారణంగా 80 శాతం వరకు సునామీలు సంభవిస్తున్నాయి. ఇలాంటి అత్యంత ప్రమాదకర సునామీ ప్రళయాల్లో నష్టాన్ని తగ్గించడానికి ముందస్తు గుర్తించడం, హెచ్చరికలు జారీ చేయడం, సత్వరమే చర్యలకు పూనుకోవడం, ఆధునిక పరిశోధనలతో సునామీ రాకను ముందే పసిగట్టడం, తీర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలను పెట్టుకొని 2015లో ఐరాస సభ్యదేశాలు తీసుకున్న నిర్ణయం ప్రకారం 2016 నుంచి ప్రతి ఏట 05 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ సునామీ అవగాహన దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ సునామీ అవగాహన దినం-2026 ఇతివృత్తంగా "సునామీలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటూ మన ప్రయత్నాలను చేద్దాం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు.

సునామీ విపత్తుల నష్టాలను తగ్గించడం: సునామీ విపత్తుల పట్ల విషయ పరిజ్ఞానాన్ని వ్యాప్తి చేయడం, విపత్తు ప్రమాదపు అంచున నివసిస్తున్న తీర ప్రాంత ప్రజలను సన్నద్ధంమచేయడం, గత సునామీ చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం, సునామీ బాధితులకు సంఘీభావం తెలియజేయడం, ఆధునిక డిజిటల్ శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో సునామీలను ముందస్తు అంచనాలతో హెచ్చరికలు జారీ చేయడం, ప్రపంచ దేశాలు సమన్వయంతో పని చేయడం, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని ఏకరువు పెట్టడం, రాబోయే తరాలకు సునామీ పట్ల కనీస జ్ఞానాన్ని అందించడం లాంటి అంశాలు సునామీ వల్ల జరిగే ప్రాణ ఆస్తి నష్టాలను పూర్తిగా తగ్గిస్తాయని గమనించాలి. పర్యావరణ కాలుష్యంతో సంభవిస్తున్న ప్రతికూల వాతావరణ మార్పుల కారణంగా కూడా సునామీలు ఎగిసిపడవచ్చని తెలుసుకుందాం. సునామీ విపత్తుల గూర్చి పూర్తి అవగాహనను ఆకలింపు చేసుకుందాం. సునామీలు నేర్పిన గత గుణపాఠాలను మరువకుండా రాబోయే రోజుల్లో రాకాసి అలల వలలో పడకుండా తీర ప్రాంత మానవాళిని కాపాడుదాం. సునామీ సృష్టించే విధ్వంసానికి అడ్డుకట్ట వేద్దాం.

మీడియా స్వేచ్ఛకు సంకెళ్లా...?

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ప్రశ్నించడం నేరం కాదు. పాలకుల తప్పులను ఎత్తిచూపడం, అవినీతిని బయటపెట్టడం, అధికార దుర్వినియోగాన్ని విమర్శించడం పౌరుల రాజ్యాంగబద్ధమైన హక్కు. ముఖ్యంగా ప్రజా సమస్యలపై నిర్భయంగా స్పందించడం, ప్రభుత్వ విధానాలను విశ్లేషించడం, అధికార వ్యవస్థలోని లోపాలను వెలుగులోకి తీసుకురావడం మీడియా ప్రాథమిక బాధ్యత. అయితే ఈ హక్కులకు చట్టాల రూపంలోనే పరిమితులు విధించే ప్రయత్నాలు పెరిగితే ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటికలు మోగినట్లే. భావప్రకటనా స్వేచ్ఛను కాపాడాల్సిన ప్రభుత్వాలే దానిని నియంత్రించే సాధనాలను రూపొందించడం ఆందోళనకరం.

డిజిటల్ యుగంలో వ్యక్తిగత సమాచార రక్షణ అత్యంత అవసరమైన అంశమే. పౌరుల అనుమతి లేకుండా వారి వ్యక్తిగత వివరాలను సేకరించడం, విక్రయించడం, దుర్వినియోగం చేయడం అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ వ్యక్తిగత సమాచార పరిరక్షణ చట్టం -- 2023 (డీపీపీడీ) వెనుక ఉద్దేశం సమర్థనీయమైనది. 2025 నవంబరులో ఈ చట్టానికి సంబంధించిన నిబంధనలను కూడా ప్రభుత్వం నోటిఫై చేసింది. కానీ వ్యక్తిగత గోప్యతను పరిరక్షించే పేరుతో ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సమాచార సేకరణ, పరిశోధనాత్మక జర్నలిజం, ప్రభుత్వంపై విమర్శలకు ఆటంకాలు ఏర్పడితే ఆ చట్టం తన అసలు లక్ష్యానికి విరుద్ధంగా పనిచేసినట్లవుతుంది. ముఖ్యంగా ఈ చట్టంలో జర్నలిస్టులకు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమాచారాన్ని సేకరించి ప్రచురించేందుకు స్పష్టమైన మినహాయింపు లేకపోవడం ప్రధాన అభ్యంతరం.

ఒక మంత్రి అవినీతికి పాల్పడినా, ఒక ఉన్నతాధికారి అక్రమాలకు పాల్పడినా, ఒక కార్పొరేట్ సంస్థ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినా వాటిని వెలుగులోకి తీసుకురావడం పరిశోధనాత్మక జర్నలిజం బాధ్యత. అటువంటి సందర్భాల్లో సంబంధిత వ్యక్తుల ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి చేస్తే సత్యాన్వేషణకు అడ్డుకట్ట పడుతుంది. నిందితులకు ముందుగానే సమాచారం చేరి ఆధారాలు మాయమయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. చట్టం నేరుగా వార్తలను నిషేధించకపోయినా, జరిమానాలు, చట్టపరమైన చర్యల భయం వార్తా సంస్థలను స్వీయ నియంత్రణ వైపు నెట్టవచ్చు. ఫలితంగా ప్రజలకు తెలియాల్సిన అనేక వాస్తవాలు వెలుగులోకి రాకుండాపోయే ప్రమాదం ఉంది.

ఈ ఆందోళనలను మరింత తీవ్రము చేస్తున్న మరో అంశం సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ)లో చేసిన మార్పు. గతంలో వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించడం వల్ల గోప్యతకు అనవసర భంగం కలుగుతుందా, దానిని వెల్లడించడంలో విస్తృత ప్రజా ప్రయోజనం ఉందా అనే అంశాలను పరిశీలించే అవకాశం ఉండేది. ఇప్పుడు వ్యక్తిగత సమాచారానికి సంబంధించిన అంశాలను మినహాయించే విధానం ప్రజా ప్రయోజనానికి సంబంధించిన సమాచారాన్ని పొందడాన్ని కష్టతరం చేయవచ్చనే విమర్శలు వస్తున్నాయి. గోప్యత హక్కు ఎంత ముఖ్యమో, ప్రభుత్వ పారదర్శకత, ప్రజల సమాచార హక్కు కూడా అంతే ముఖ్యమైనవి. ఈ రెండింటి మధ్య సమతుల్యత ఉండాలి. ఒక హక్కును కాపాడే క్రమంలో మరొక హక్కును బలహీనపరచడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.

మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన విద్వేష ప్రసంగాలు, విద్వేష నేరాల నిరోధక బిల్లు -- 2026 కూడా ఇదే తరహా చర్చకు తెరతీసింది. కులం, మతం, భాష, ప్రాంతం, లింగం తదితర అంశాల ఆధారంగా ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలను నియంత్రించడం ప్రభుత్వ బాధ్యత. సమాజంలో సామరస్యాన్ని కాపాడటం, బలహీన వర్గాలపై విద్వేష దాడులను అరికట్టడం అత్యవసరం. అయితే ఆ పేరుతో రాజకీయ విమర్శలను, ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయాలను, సామాజిక అసమానతలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి అవకాశం కల్పించకూడదు.

ఈ బిల్లు 2026 మార్చి 29న తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టబడింది. ఇందులో మొదటి నేరానికి ఒకటి నుంచి ఏడేళ్ల వరకు, పునరావృత నేరానికి రెండేళ్ల నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షలు ప్రతిపాదించారు. అంతేకాకుండా విద్వేషపూరిత సమాచారాన్ని తొలగించడం లేదా నిరోధించడం కోసం ప్రభుత్వ అధికారులకు అధికారాలు కల్పించారు. అయితే విద్వేష ప్రసంగానికి, సాధారణ రాజకీయ విమర్శకు మధ్య స్పష్టమైన గీత గీయకపోతే ఈ నిబంధనలు దుర్వినియోగమయ్యే అవకాశం ఉంది. 'హాని', 'విద్వేషం', 'సామరస్యానికి భంగం' వంటి పదాలకు విస్తృతమైన అర్థాలు కల్పిస్తే అధికారుల విచక్షణకు అంతులేకుండా పోవచ్చు. ఒక వ్యక్తి ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శించడం, ఒక నాయకుడి నిర్ణయాన్ని తప్పుబట్టడం, ఒక సామాజిక అన్యాయంపై నిరసన వ్యక్తం చేయడం విద్వేష నేరంగా పరిగణించడానికి వీల్లేదు. ఈ బిల్లులోని కొన్ని నిబంధనలపై శాసనసభ ఎంపిక సంఘం పరిశీలన కూడా అవసరమైంది. ్రా=నా శావస్త్రఅంశ్రీఖ్అజవ =వంఖుతీఎష్ట్ర +1

వాస్తవానికి భారతీయ న్యాయ సంహిత -- 2023లోని 196, 197, 299 తదితర సెక్షన్లు ఇప్పటికే వివిధ రకాల విద్వేషపూరిత చర్యలను శిక్షించేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. సమాచార సాంకేతిక చట్టం -- 2000 కూడా డిజిటల్ వేదికలపై చట్టవిరుద్ధమైన సమాచారాన్ని నియంత్రించడానికి కొన్ని అధికారాలను కల్పిస్తోంది. ఇన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పుడు వాటిని సమర్థంగా అమలు చేయకుండా కొత్త చట్టాలు తీసుకురావడం వల్ల సమస్యలు పరిష్కారమవుతాయా అన్నది ఆలోచించాలి. పైగా, తెలంగాణ బిల్లులో కంటెంట్ తొలగింపునకు సంబంధించి అధికారుల విచక్షణపై తగిన స్వతంత్ర పర్యవేక్షణ, అప్పీల్ వంటి రక్షణలు లేకపోవడంపై న్యాయ నిపుణులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ్రా=నా శావస్త్రఅంశ్రీఖ్అజవ =వంఖుతీఎష్ట్ర ం1

భారత రాజ్యాంగంలోని 19(1)(ఎ) అధికరణం భావప్రకటనా స్వేచ్ఛకు హామీ ఇస్తుంది. అదే సమయంలో 19(2) అధికరణం ప్రజా శాంతి, దేశ సమగ్రత, పరువు ప్రతిష్ఠ వంటి నిర్దిష్ట కారణాలపై సహేతుకమైన ఆంక్షలకు అవకాశం కల్పిస్తుంది. అంటే స్వేచ్ఛకు పరిమితులు ఉండవచ్చు కానీ అవి సహేతుకంగా, స్పష్టంగా, అవసరానికి అనుగుణంగా ఉండాలి. విద్వేషాన్ని ప్రేరేపించడం, హింసకు పురిగొల్పడం వేరు;

విద్యుత్ అంతరాయం లేకుండా చూడండి

దొర్నిపాడునవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలో గురువారంజడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికలు జరుగుతుందన్న విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్



సిబ్బందికి సలహాలు సూచనలను విద్యుత్ ఏ డి ఈ సతీష్ కుమార్ రెడ్డి సూచించారు,గురువారం దొర్నిపాడు విద్యుత్ కేంద్రము నందు మండలంలో పనిచేసే విద్యుత్ సిబ్బందితోసమావేశపరిచి స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది అప్రమత్తంగా ఉండి విద్యుత్ అంతరాయం లేకుండా చూడడంతో పాటు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో లైవ్ ఇన్స్పెక్టర్ కుక్కలయ్య విద్యు సిబ్బంది పాల్గొన్నారు

టిప్పర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



మహానంది, పల్లె వెలుగు టిప్పర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లెలో చోటుచేసుకుంది. బుధవారం రాత్రి స్థానికుల వివరాల మేరకు.. ఆర్ఎస్ గాజులపల్లెకు చెందిన ఎర్రమల మద్దిలేటి (చిన్న కిట్టు)అనే వ్యక్తి ఎక్సెల్ బండి పై వస్తుండగా అదే సమయంలో మట్టిలోడుతో వస్తున్న టిప్పర్ ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో అతని తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నంద్యాల ఆస్పత్రికి ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కొరకు ప్రైవేట్

మహానంది మండలంలో ఓటర్లకు ఏర్పాట్లు..

-38 పోలింగ్ కేంద్రాలు సిద్ధం





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని 11 ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నేడు పోటీచేస్తున్న అభ్యర్థులను ఎన్నుకోవడానికి ఎన్నికల అధికారులు ఓటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి ఓటింగ్ లో పాల్గొనే 14,695 మంది పురుషులు, 15,471 మంది స్త్రీలు, 10 మంది ఇతరులు ఓటు హక్కును వినియోగించుకోవడానికి మండలంలో మొత్తం 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయించారు. ఇందులో వరుసల్లో నిల్చొని ఓటు హక్కును వినియోగిం చుకోవడానికి నీడకోసం సామీయాలు , రద్దీని తగ్గించి క్రమబద్ధంగా పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లడానికి అవసరమైన క్యూలైన్లను సైతం సిద్ధం చేశారు. ఇందుకోసం ఆయా గ్రామాల్లోని వీఆర్వోలు, స్వర్ణ గ్రామపంచాయితీ కార్యదర్శులు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ క్రమంలోనే ఓటర్లకు రక్షణ, భద్రత కల్పించడానికి ఎస్సై శివాంజల్ ఆధ్వర్యంలో అవసరమైన ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది , ప్రత్యేక పోలీస్ బలగాలను ఏర్పాటు చేశారు.

మంత్రి టీజీ భరత్, మేయర్ ప్రత్యూషలను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ ఎస్. రాఘవేంద్ర, కమ్మరి పార్వతమ్మ శాలువాలతో ఘనంగా సత్కరించిన నాయకులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 48వ వార్డు కార్పొరేటర్ ఎస్. రాఘవేంద్ర, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మరియు నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మలు మంత్రి టీజీ భరత్, కర్నూలు నగర మేయర్ బొల్లెద్దుల విజయ ప్రత్యూషలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి, మేయర్‌కు వారు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగరంలోని పలు అభివృద్ధి పనులతో పాటు 48వ వార్డు పరిధిలోని సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రితో చర్చించారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 48వ వార్డు ఇన్‌ఛార్జ్ నాగేశ్వరరావుతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇమ్మానియేల్ (గిడ్డయ్య), గాంధీ, ప్రకాశం, అయ్యన్న, పర్ష తదితరులు పాల్గొన్నారు.



బిజినెస్

దలాల్ స్ట్రీట్‌లో దూసుకెళ్లిన సూచీలు.. సెన్సెక్స్ 1,225 పాయింట్లు జంప్

76,917.85 వద్ద ముగిసిన సెన్సెక్స్
నిఫ్టీ 370.05 పాయింట్లు పెరిగి 23,810.85కు చేరిక
వరునగా నాలుగో సెషన్‌లోనూ మార్కెట్లకు లాభాలు
బ్రెంట్ క్రూడ్ ధర తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆశావాదం
ఎఫ్‌ఎంసీజీ, రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడం, విదేశీ పెట్టుబడులు తిరిగి రావడం, కంపెనీల త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లలో ఆశలు పెంచడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1,225.07 పాయింట్లు (1.62 శాతం) ఎగబాకి 76,917.85 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 370.05 పాయింట్లు (1.58 శాతం) పెరిగి 23,810.85 వద్ద ముగిసింది. దీంతో నిఫ్టీ కీలకమైన 23,800 పాయింట్ల స్థాయిని తిరిగి అధిగమించింది. వరుసగా నాలుగో సెషన్‌లోనూ మార్కెట్లు లాభాలు నమోదు చేశాయి. ఈ నాలుగు సెషన్లలో సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు 5 శాతం మేర పెరిగాయి. మార్కెట్ ర్యాలీకి ప్రధానంగా ముడిచమురు ధరల తగ్గుదల తోడైంది. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ధర గత సెషన్‌లో సుమారు 7 శాతం పడిపోయి బ్యారెల్‌కు 105 డాలర్ల స్థాయికి చేరింది. అమెరికా-ఇరాన్ మధ్య దౌత్య చర్చల్లో పురోగతి ఉండొచ్చన్న సంకేతాలతో సరఫరాకు ఆటంకాలు తగ్గుతాయనే అంచనాలు ఏర్పడ్డాయి. భారత్ తన చమురు అవసరాల్లో అధిక భాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. అందువల్ల ముడిచమురు ధరలు తగ్గితే దేశ దిగుమతి బిల్లు, ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంటుంది. కంపెనీలకు ముడిసరుకు, ఇంధన వ్యయాలు తగ్గుతాయన్న ఆశలతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపారు. మరోవైపు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత ఈక్విటీ మార్కెట్లలో మళ్లీ కొనుగోళ్లు చేపట్టడం కూడా సూచీలకు బలాన్నిచ్చింది. రంగాలవారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ సూచీ 2.5 శాతం పెరిగింది. రియల్టీ సూచీ 2.2 శాతం, ప్రైవేట్ బ్యాంకుల సూచీ 1.78 శాతం లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఆటో, మీడియా రంగాల షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. నిఫ్టీ 50లో బీఎస్ఈ లిమిటెడ్, టాటా కన్స్యూమర్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభపడిన వాటిలో ముందున్నాయి. మరోవైపు ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, ఓఎన్‌జీసీ, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ షేర్లు నష్టాలను చవిచూశాయి. మొత్తం 16 ప్రధాన రంగాల సూచీల్లో 13 లాభాలతో ముగిశాయి. హెచ్‌యూఎల్ షేరు దాదాపు 4 శాతం పెరిగింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ కొనుగోళ్లు జరిగాయి. ఈ పరిణామం మార్కెట్ లాభాలు కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాలేదని సూచించింది. అయితే అంతర్జాతీయ పరిణామాలు, ముడిచమురు ధరల్లో మార్పులు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, కంపెనీల క్యూ2 ఫలితాలు తదుపరి సెషన్లలోనూ మార్కెట్ దిశను ప్రభావితం చేయనున్నాయి. అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలపైనా ఇన్వెస్టర్లు దృష్టి సారించనున్నారు.

హ్యాకింగ్ దెబ్బకు బైనాన్స్ విలవిల..

రూ.45,000 కోట్ల క్రిప్టో పెట్టుబడులు వెనక్కి!



న్యూయార్క్, నవంబర్ 2: క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను బైనాన్స్ హ్యాకింగ్ కలవరపెడుతున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ ఎక్స్చేంజీ బైనాన్స్‌లో సైబర్ దాడి జరిగిన విషయం తెలిసిందే. గురువారం చోటుచేసుకున్న ఈ ఘటనలో ఏకంగా 6.3 బిలియన్ డాలర్ల (ఇంచుమించుగా రూ.60, 000 కోట్లు) ఆస్తులు దోపిడీకి గురయ్యాయి. అనుమానం వచ్చిన తక్షణమే ట్రేడింగ్‌ను ఆపేశారు. మార్కెట్ చరిత్రలోనే మునుపెన్నడూ ఈ స్థాయిలో హ్యాకింగ్‌తో నష్టం వాటిల్లలేదు మరి. ఈ క్రమంలో ఆదివారం మళ్లీ తెరుచుకున్న బైనాన్స్ క్రిప్టో ఎక్స్చేంజీ నుంచి మదుపర్లు పెద్ద ఎత్తున ఉపసంహరణలకు దిగారు. సైబర్ దాడి నేపథ్యంలో ఎక్స్చేంజీ ఇచ్చిన 3 రోజుల విరామం భారత కాలమానం ప్రకారం ఉదయం 11:30 గంటలకు తొలిగిపోయింది. అయితే ఆ వెంటనే భారీగా విత్‌డ్రాయల్స్ మొదలయ్యాయి. ఈ దెబ్బకు పాపులర్ క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ విలువ 75,000 డాలర్ల దిగువకు దిగజారింది. మరిన్ని ప్రధాన క్రిప్టోకరెన్సీలూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

వేల కోట్లలో విత్‌డ్రాయల్స్

ఒక్కరోజే ఏకంగా 4.72 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.45,000 కోట్లు) బైనాన్స్ ఎక్స్చేంజీకి దూరమయ్యాయి. ఈ ఎక్స్చేంజీలో ఉన్న ఆస్తుల విలువలో ఇది సుమారు 2.8 శాతానికి సమానం కావడం గమనార్హం. బైనాన్స్ నిర్వహణలో మొత్తం 171 బిలియన్ డాలర్ల ఆస్తులున్నాయి. ఇక ఈ హ్యాకింగ్ వెనుక ఉత్తర కొరియాకు చెందిన సైబర్ కేటుగాళ్లు ఉన్నారని చెప్తున్నారు. ట్రేడర్‌ట్రైటర్ అనే సంస్థే ఈ హ్యాకింగ్‌కు కారణమని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ అంటున్నది. గత ఏడాది 1.5 బిలియన్ డాలర్ల హ్యాకింగ్ వెనుకా ఇదే ఉన్నదని గుర్తుచేస్తున్నది. ఈ నేపథ్యంలోనే క్రిప్టో ఎక్స్చేంజీలు, బ్లాక్‌చైన్ అనలిటిక్స్ కంపెనీలు, ఇతరులను అనుమానిత లావాదేవీలను నిలిపివేయాలని సూచించింది. దొంగిలించిన ఆస్తులను ట్రేడర్‌ట్రైటర్.. ఎంథీరమ్ క్రిప్టోకరెన్సీలోకి మార్చుతున్నట్టు ఎఫ్‌బీఐ అధికారులు ఆరోపిస్తున్నారు. మరోవైపు అపహరణకు గురైన క్రిప్టో ఆస్తులను తిరిగి రికవరీ చేస్తామన్న ధీమాను బైనాన్స్ ఎక్స్చేంజీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. దాదాపు 90 శాతం వెనక్కి పస్తుందంటున్న బైనాన్స్.. ఈ క్రమంలోనే దొంగిలించబడిన ఆస్తుల్లో దాదాపు 3 బిలియన్ డాలర్లను ఫ్రీజ్ చేయడానికి ఇతర క్రిప్టోకరెన్సీ సంస్థలతో కలిసి పనిచేసినట్టు కూడా పేర్కొన్నది.

ఈ నష్టం ఎవరిది?

బైనాన్స్ క్రిప్టోకరెన్సీ ఎక్స్చేంజీలో హ్యాంకింగ్.. మదుపర్లకు అపార నష్టాన్నే మిగిల్చింది. దీంతో ఈ నష్టం ఇప్పుడు ఎవరు భరిస్తారు? అన్న సందేహాలు మార్కెట్‌వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి. అయితే ఎక్స్చేంజీ కాంట్రాక్చువల్ ఆబ్లిగేషన్స్, నిర్వహణలో ఉన్న ఆస్తులు ఎన్ని? అనే దానిపై ఆధారపడి ఉంటుందని న్యాయ నిపుణులు చెప్తున్నారు. ఆస్తుల యాజమాన్య హక్కులు మదుపర్లకు ఉన్నా.. వాటి ట్రేడింగ్, ఇతరత్రా లావాదేవీలను ఎక్స్చేంజీలే చూసుకుంటాయని అంటున్నారు. అందుకే ఇక్కడ ఒప్పందాల్లో ఏమున్నదన్నది కీలకమని గుర్తుచేస్తున్నారు. అయితే సైబర్ దాడుల్లో వాటిల్లిన నష్టాలకైతే నిజానికి ఎక్స్చేంజీల వైఫల్యాలే కారణమని వివరిస్తున్నారు. అయినప్పటికీ చట్టాలపరంగా చూస్తే మొత్తం బాధ్యతను ఎక్స్చేంజీలపైనే పెట్టలేమన్న తీర్పులు గతంలో వచ్చాయని పేర్కొంటున్నారు. కానీ ఈ నష్టాన్ని భర్తీ చేస్తామని ఈ కేసులో బైనాన్స్ హామీ ఇచ్చినందున మదుపర్లు అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న అభిప్రాయాలనైతే వారు వెలిబుచ్చుతున్నా రు. ఇక భారత్‌లో ఈ తరహా ఘటనల్ని మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ-2002) కిందికి తెచ్చి చర్యలు చేపడుతున్నారు. ఒకవేళ ఎక్స్చేంజీలు దివాలా తీస్తే దివాలా చట్టం (ఐబీసీ-2016) కింద మదుపర్ల ప్రయోజనాలను కాపాడేలా నిర్ణయాలను తీసుకుంటున్నారని లా ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు.


లాభాల్లో ఎస్‌బీఐ దూకుడు.. మూడు నెలల్లో రూ.23,038 కోట్లు

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బీఐ 2026-27 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో మంచి ఫలితాలు నమోదు చేసింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 14.3 శాతం పెరిగి రూ.23, 038 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు రూ.20,160 కోట్ల లాభాన్ని ఆర్జించింది. వడ్డీ ఆదాయంలో వృద్ధి, రుణ నష్టాల కోసం కేటాయింపులు తగ్గడం లాభం పెరగడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 15 శాతం పెరిగి రూ.49,143 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో ఇది రూ.42,847 కోట్లుగా ఉంది. రుణాలపై వచ్చిన వడ్డీకి, డిపాజిట్లపై చెల్లించిన వడ్డీకి మధ్య ఉన్న తేడానే నికర వడ్డీ ఆదాయం. మరోవైపు, నిర్వహణ లాభం మాత్రం 1.4 శాతం తగ్గి రూ.26,937 కోట్లకు పరిమితమైంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ.27,311 కోట్లుగా నమోదైంది. ఈసారి రూ.7,288 కోట్ల మేర ఒకేసారి వచ్చిన ఆదాయం కూడా బ్యాంకు లాభానికి అదనపు ఊతమిచ్చింది. రుణాల నాణ్యతలోనూ ఎస్‌బీఐ మెరుగుదల సాధించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తుల (జీఎన్‌పీఏ) నిష్పత్తి 1.39 శాతానికి తగ్గింది. జూన్ త్రైమాసికంలో ఇది 1.47 శాతంగా ఉంది. నికర నిరర్థక ఆస్తుల (ఎన్ఎన్‌పీఏ) నిష్పత్తి కూడా 0.38 శాతం నుంచి 0.36 శాతానికి దిగివచ్చింది. రుణ నష్టాల కోసం చేసిన కేటాయింపులు గత ఏడాది ఇదే కాలంలోని రూ.5,400 కోట్ల నుంచి రూ.4,217 కోట్లకు తగ్గాయి.



ఐపీఎల్‌లో భారీ ట్రేడ్: పంజాబ్‌కు హార్దిక్.. ముంబైకి అర్ష్‌దీప్!

హార్దిక్ పాండ్యాను పంజాబ్‌కు బదిలీ చేయనున్న ముంబై ఇండియన్స్
బదులుగా పేసర్ అర్ష్‌దీప్ సింగ్, విష్ణు వినోద్‌లను తీసుకోనున్న ముంబై
ఇరు ఫ్రాంచైజీల మధ్య ఒప్పందం దాదాపు ఖరారైనట్లు కథనాల వెల్లడి
గతంలో కేకేఆర్, రాజస్థాన్, చెన్నైలతో ట్రేడింగ్ చర్చలు విఫలం
ఈ డీల్‌తో ఐపీఎల్ ట్రేడ్ మార్కెట్‌లో మరిన్ని మార్పులకు అవకాశం





ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ, క్రికెట్ వర్గాల్లో సంచలనం సృష్టించే పరిణామం ఒకటి చోటుచేసుకుంది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను పంజాబ్ కింగ్స్‌కు బదిలీ చేసేందుకు ముంబై ఇండియన్స్ (ఎంఐ) అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మెగా ట్రేడ్‌లో భాగంగా పంజాబ్ నుంచి యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, వికెట్ కీపర్ బ్యాటర్ విష్ణు వినోద్ ముంబై ఇండియన్స్ జట్టులోకి రానున్నారు. ప్రముఖ క్రీడా మ్యాగజైన్ 'స్పోర్ట్స్‌స్టార్' తన కథనంలో ఈ విషయాన్ని వెల్లడించింది. ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) ఉన్నత యాజమాన్యాల మధ్య చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లు పేర్కొంది. అయితే, ఈ భారీ డీల్‌పై ఇరు ఫ్రాంచైజీలు ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. "రికీ పాంటింగ్ కోచ్‌గా ఉన్న ఫ్రాంచైజీ (పంజాబ్) ముంబై ఇండియన్స్‌తో చర్చలలో పురోగతి సాధించింది. హార్దిక్ పాండ్యాకు బదులుగా పేసర్ అర్ష్‌దీప్ సింగ్, వికెట్ కీపర్ విష్ణు వినోద్‌లను పంపే అవకాశం ఉంది" అని ఆ కథనం పేర్కొంది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసినప్పటి నుంచి హార్దిక్ పాండ్యాను ముంబై యాజమాన్యం వదులుకోవాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) వంటి జట్లతో ముంబై చర్చలు జరిపింది. హార్దిక్‌కు బదులుగా హర్షిత్ రాణా, అంగ్‌క్రిష్ రఘువంశీలను కేకేఆర్ నుంచి ముంబై కోరగా, అందుకు ఆ జట్టు నిరాకరించింది. అలాగే, యశస్వి జైస్వాల్, రవి బిష్ణోయ్‌ల కోసం రాజస్థాన్‌తో, ఆయుష్ మాత్రే కోసం చెన్నైతో జరిపిన చర్చలు కూడా విఫలమయ్యాయి. అయితే, ఎవరూ ఊహించని విధంగా పంజాబ్‌తో డీల్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 తర్వాత గాయంతో మైదానానికి దూరంగా ఉన్న హార్దిక్, నేరుగా ఐపీఎల్ 2027 సీజన్‌లోనే ఆడతాడని అంచనా. ఈ అనూహ్య ట్రేడ్ కారణంగా ఐపీఎల్ మార్కెట్‌లో మరిన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. ఈ డీల్ తర్వాత పంజాబ్ జట్టు, మార్కస్ స్టోయినిస్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసి, వారి నుంచి ఎడమచేతి వాటం పేసర్ మొహ్సిన్ ఖాన్‌ను తీసుకునేందుకు ప్రయత్నించవచ్చని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

కోహ్లీ, రోహిత్‌ల విషయంలో మా ప్లాన్స్ ఇవే.. న్యూజిలాండ్ కెప్టెన్ శాంట్నర్



భారత స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను కట్టడి చేయడంపై న్యూజిలాండ్ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఐదు వన్డేల సిరీస్‌లో ప్రతి మ్యాచ్‌లోనూ వీలైనంత త్వరగా ఆ ఇద్దరినీ ఔట్ చేయాలని భావిస్తున్నట్లు న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ వెల్లడించాడు. బుధవారం ఈడెన్ పార్క్‌లో తొలి వన్డేతో సిరీస్ ప్రారంభం కానుంది. కోహ్లీ, రోహిత్ న్యూజిలాండ్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి వారి ఆటపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఇద్దరూ కలిసి ప్రాక్టీస్ చేస్తున్న దృశ్యాలు కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్న ఈ ఇద్దరు బ్యాటర్లను ఆరంభంలోనే అడ్డుకోవాలని శాంట్నర్ భావిస్తున్నాడు. భారత టాప్ ఆర్డర్ బలమేంటో తమకు చాలాకాలంగా తెలుసని చెప్పాడు. రోహిత్, కోహ్లీ ఆరంభంలో వేగంగా పరుగులు సాధించి జట్టుకు మంచి పునాది వేస్తారని, ఆ తర్వాత మధ్య, చివరి ఓవర్లలో భారీ స్కోరుకు అవకాశం కల్పిస్తారని వివరించాడు. పిచ్ నుంచి సీమర్లకు కొంత సహకారం లభిస్తే కోహ్లీ, రోహిత్‌లను నిలువరించడం సులభమవుతుందని శాంట్నర్ అభిప్రాయపడ్డాడు. పిచ్‌పై బంతి కదలిక ఉంటే పేసర్ల ప్రభావం చూపగలరని చెప్పాడు.

స్పోర్ట్స్

సొంత ఖర్చుతోనే సింధు, లక్ష్యసేన్ విజయాలు.. భారత షట్లర్లకు నిధుల కష్టాలు!

యూరప్ పర్యటనకు నిధులు విడుదల చేయని సాయ్
ఆటగాళ్లే ప్రయాణం, భోజనం, వసతి ఖర్చులు భరించిన వైనం
కొందరు ఆటగాళ్లు కోచ్‌లు లేకుండానే పోటీల్లో పాల్గొన్న దుస్థితి
గడువులోగా ప్రతిపాదన ఇవ్వలేదని సాయ్ వివరణ
ఆసియా క్రీడల ఫలితాల వల్లే నిధులు ఆగాయన్న వాదనను ఖండించిన సాయ్



భారత బ్యాడ్మింటన్ స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్ యూరప్ పర్యటనలో టైటిళ్లు గెలిచి సత్తా చాటారు. అయితే ఆ టోర్నీలకు వెళ్లేందుకు అవసరమైన ఖర్చుల విషయంలో వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫిన్లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీల్లో జరిగిన నాలుగు టోర్నీలకు భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) నిధులు విడుదల చేయలేదని సమాచారం. 'ఇండియన్ ఎక్స్ ప్రెస్'ను ఉటంకిస్తూ 'ఇండియా టుడే' కథనం ప్రకారం.. ప్రయాణం, భోజనం, వసతి ఖర్చులను ఆటగాళ్లే భరించాల్సి వచ్చింది. నిధులు అందకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన సింధు.. కొంత ఖర్చును తానే భరించానని, ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సంస్థ కూడా సాయం చేసిందని తెలిపింది. నిధుల కొరత ప్రభావం ఆటగాళ్ల సహాయక సిబ్బందిపైనా పడింది. కోచ్‌ల ఖర్చులు భరించలేక కొందరు వారిని వెంట తీసుకెళ్లలేకపోయారు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అష్మితా చాలిహా, డెన్మార్క్ ఓపెన్‌లో తన్వీ శర్మ కోచ్ సహాయం లేకుండానే పోటీపడ్డారు. నిధులు నిలిచిపోవడానికి కారణంపై భిన్న కథనాలు వెలువడ్డాయి. ఆసియా క్రీడల్లో భారత బ్యాడ్మింటన్ జట్టు ప్రదర్శన దీనికి కారణమై ఉండొచ్చని కొందరు అనుమానించినా.. ఆ వాదనను సాయ్ అధికారి ఖండించారు. టోర్నీలకు 30 రోజుల ముందుగా సమర్పించాల్సిన ప్రతిపాదనను బ్యాడ్మింటన్ సంఘం (బీఏఐ) గడువులోగా ఇవ్వకపోవడంతో నిధులు విడుదల కాలేదని వివరించారు. నిధుల ఇబ్బందుల నేపథ్యంలోనూ భారత ఆటగాళ్లు మంచి ఫలితాలు సాధించారు. జర్మనీలో జరిగిన హైలో ఓపెన్‌లో లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలవగా, సింధు మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది. ఈ ఏడాది ఆమెకు ఇది రెండో టైటిల్. మరోవైపు, రాబోయే టోర్నీలకు నిధుల సాయం పునరుద్ధరిస్తామని సాయ్ తెలిపినట్లు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పేర్కొంది. అయితే యూరప్ పర్యటనలో ఆటగాళ్లు



గేమింగ్ రంగంలోకి సూపర్ స్టార్ మహేశ్ బాబు..

'టేక్‌డౌన్: జెనెసిస్'తో కొత్త ప్రయాణం!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు మరో కొత్త రంగంలోకి అడుగుపెట్టారు. ఇప్పటివరకు వెండితెరపై తన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన.. ఇప్పుడు గేమింగ్ పరిశ్రమలోనూ తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యారు. ముంబైకి చెందిన ప్రముఖ ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ షార్ట్ గన్ గేమ్స్‌లో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా చేరారు. ఈ భాగస్వామ్యంతో మహేశ్ బాబు వ్యాపార ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అధ్యాయం మొదలైంది. సినిమాలతో పాటు వ్యాపార రంగాలపైనా ఆసక్తి చూపించే మహేశ్ బాబు.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న గేమింగ్ పరిశ్రమలోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొత్త భాగస్వామ్యం ద్వారా గేమింగ్ రంగంలో తన ఉనికిని చాటుకోవాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. మహేశ్ బాబు పెట్టుబడిదారుగా చేరిన షార్ట్ గన్ గేమ్స్ సంస్థ 'టేక్‌డౌన్: జెనెసిస్' పేరుతో ఓ యాక్షన్ అడ్వెంచర్ గేమ్‌ను అభివృద్ధి చేయనుంది. ఈ గేమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ప్రస్తుతం వెల్లడికాలేదు. గేమ్ కథాంశం, ప్రత్యేకతలు, ఏయే వేదికల్లో అందుబాటులోకి వస్తుంది, విడుదల తేదీ వంటి అంశాలపై సంస్థ ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. అలాగే ఈ సంస్థలో మహేశ్ బాబు ఎంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టారనే వివరాలను కూడా వెల్లడించలేదు. ఆయన ఈ ప్రాజెక్టులో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా భాగస్వామ్యం కావడం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం. మహేశ్ బాబు ఇప్పటికే సినిమాలతో పాటు పలు వ్యాపార కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పుడు గేమింగ్ రంగంలోకి అడుగుపెట్టడం ఆయన వ్యాపార ఆసక్తులకు మరో ఉదాహరణగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా గేమింగ్ పరిశ్రమకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడం ఆసక్తికరమైన పరిణామంగా మారింది.ముఖ్యంగా ప్రముఖ సినీ నటుడు ఈ ప్రాజెక్టులో భాగస్వామి కావడంతో 'టేక్‌డౌన్: జెనెసిస్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగే అవకాశం ఉంది. అయితే గేమ్ విజయానికి దాని కథ, రూపకల్పన, ఆటగాళ్లకు అందించే అనుభూతి వంటి అంశాలు కీలకం కానున్నాయి. సూపర్ స్టార్ కొత్త రంగంలోకి అడుగుపెట్టారనే వార్తతో అభిమానులు ఆసక్తిగా స్పందిస్తున్నారు. ఇప్పటివరకు సినిమాల్లో మాత్రమే చూసిన మహేశ్ బాబు పేరు ఇప్పుడు గేమింగ్ ప్రపంచంలోనూ వినిపించనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆయనకు ఎలాంటి ఫలితాలు వస్తాయి? 'టేక్‌డౌన్: జెనెసిస్' గేమ్ ఎప్పుడు విడుదలవుతుంది? అందులో మహేశ్ బాబు భాగస్వామ్యం ఏ స్థాయిలో ఉండనుంది? అనే ప్రశ్నలకు సంస్థ నుంచి వచ్చే తదుపరి ప్రకటనలతో సమాధానాలు లభించనున్నాయి.

హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమైన సూర్య..

'సీన్'పై భారీ అంచనాలు!




2026 సంవత్సరం కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కెరీర్‌కు గోల్డెన్ పీరియడ్‌లా మారిపోయింది. దాదాపు దశాబ్ద కాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన విజయాలు లేక ఇబ్బంది పడిన సూర్య, ఈ ఏడాది ఏకంగా రెండు బ్లాక్‌బస్టర్ హిట్‌లతో తన సత్తా చాటారు. 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాలతో రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త జోరుమీదున్న సూర్య, ఇప్పుడు తన మూడో సినిమా 'సీన్'తో హ్యాట్రిక్ విజయం సాధించేందుకు సిద్ధమవుతున్నారు. నవంబర్ 6న విడుదల కానున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా 'ఎన్‌జీకే', 'కంగువ' వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో సూర్య కథల ఎంపికపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే, వాటి నుంచి పాఠాలు నేర్చుకున్న ఆయన ఈ ఏడాది పూర్తిగా భిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అదరగొట్టారు. మొదట ఆర్‌జే బాలాజీ దర్శకత్వం లో వచ్చిన ఫాంటసీ సోషల్ డ్రామా 'కరుప్పు' సినిమాతో సూర్యకు భారీ బ్రేక్ లభించింది. చట్టంలోని లూప్‌హోల్స్‌ను ప్రశ్నిస్తూనే, కమర్షియ ల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 300 కోట్లు వసూలు చేసి ఆయన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఆ తర్వాత తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో కలిసి సూర్య చేసిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రం కుటుంబ ప్రేక్షకులను విశేషంగా ఆక ట్టుకుంది. వయసులో తేడా ఉన్న ప్రేమకథాం శంతో తెరకెక్కిన ఈ చిత్రం ఎలాంటి భారీ యాక్షన్ సీన్లు లేకుండా కేవలం బలమైన భావోద్వేగాలు, చక్కని హాస్యంతో బాక్సాఫీస్ వద్ద రూ. 209 కోట్లకు పైగా వసూలు చేసింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా ఘన విజయం సాధించడం విశేషం. ఇలా ఈ రెండు సినిమాల ద్వారా సూర్య తన బాక్సాఫీస్ స్టామినా ఏంటో మరోసారి నిరూపించారు. ఇప్పుడు మలయాళంలో 'రోమాంచం', 'ఆవేశం' వంటి విభిన్న చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న జితూ మాధవన్ దర్శకత్వంలో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'సీన్'. నజ్రియా నజీమ్, నాస్లెన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. విభిన్నమైన కథాంశాలతో దూసుకుపోతున్న సూర్య, ఈసారికూడా విజయం సాధించి 2026ను తన నామ సంవత్సరంగా మార్చుకుంటారా లేదా అనేది నవంబర్ 6న తేలనుంది.

మమితా బైజు అసలు పేరు ఏంటో తెలుసా..? ఓ మిస్టేక్ వల్ల ఈ పేరు వచ్చిందట!



మమితా బైజు.. ఇప్పుడు సౌత్‌ఇండియాలో ఈ పేరు ఒక సంచలనం. ప్రేమలు మూవీతో మలయాళీలతో పాటు తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత వరస సినిమాలతో దూసుకెళ్తోంది. ఇటీవల విశ్వనాథ్ అండ్ సన్స్, బెల్లెహోమ్ కుటుంబం యూనిట్‌తో భారీ విజయాలను అందుకుంది. ఈ ఏడాదిలో అత్యధిక హిట్లు అందుకున్న దక్షిణాది బ్యూటీ మమితనే. తాజాగా ఈ బ్యూటీ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుంది. ఇండస్ట్రీ మొత్తం మార్మోగుతున్న మమిత అనే పేరు..తనది కాదని..ఓ పొరపాటు వల్ల అసలు పేరు మారిపోయి ఈ పేరు స్థిరపడిందని వెల్లడించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మమిత మాట్లాడుతూ... 'నేను పుట్టినప్పుడు అమ్మానాన్నలు పెట్టిన పేరు నమిత. కానీ బర్త్ సర్టిఫికెట్ నమోదు చేసే సమయంలో జరిగిన పొరపాటు వల్ల 'నమిత' కాస్తా 'మమిత'గా రాశారు. ఈ విషయాన్ని మా వాళ్లు నాలుగైదేళ్ల వరకు గమనించలేదు. చివరికి నన్ను స్కూల్‌లో జాయిన్ చేసినప్పుడు సర్టిఫికెట్‌లో పేరు చూసి షాక్ అయ్యారు. కాకపోతే అప్పటికే చాలా ఏళ్లు గడిచిపోవడంతో చేసేదేమీ లేక వాళ్లకి ఇష్టం లేకున్నా ఆ పేరునే కొనసాగించారు. అలా నా పేరు నమిత నుంచి మమితగా మారిపోయింది' అని మమిత చెప్పుకొచ్చింది.

ఓటీటీలో 'రణబాలి'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన తాజా చిత్రం 'రణబాలి'. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద కూడా వసూళు ఫర్వాలేదనిపించింది. కాగా, ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ విడుదలకు సిద్ధమైంది.

విడుదల తేదీపై సందేహాలు 'రణబాలి' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకులను అలరించనుంది. ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ ఇటీవలే అధికారికంగా ప్రకటించినప్పటికీ.. ఆ తర్వాత ఆ పోస్టును తొలగించింది. దీంతో సినిమా ఓటీటీ విడుదల తేదీపై సందేహాలు నెలకొన్నాయి. నెట్‌ఫ్లిక్స్ ప్రకటించిన తేదీనే సినిమా స్ట్రీమింగ్ అవుతుందా? లేక విడుదల తేదీలో మార్పులు ఉంటాయా? అన్నది ఆసక్తికరంగా మారింది. దీనిపై ఓటీటీ సంస్థ నుంచి మరో సారి స్పష్టత రావాల్సి ఉంది. 1876--78 మధ్యకాలంలో మద్రాసు ప్రెసిడెన్సీలో వచ్చిన భయంకరమైన కరువు నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. మద్రాసుకు కొత్తగా వచ్చిన కమిషనర్(ఆర్నాల్డ్ వోస్లూ)..అధికారులకు కొత్త కండీషన్ పెడతారు. ఇక్కడ పండించిన ప్రతి గింజా బ్రిటన్‌కు వెళ్లాల్సిందేనని ఆదేశిస్తాడు. ఎదురు తిరిగిన వాళ్లను దారుణంగా చంపేస్తాడు. ధాన్యాన్ని దేశం దాటించడానికి రైల్వే పనులు ప్రారంభిస్తాడు. కరువు సృష్టించి.. అక్కడ ప్రజలను పనికి వచ్చేలా చేస్తాడు. ఈ విషయం రాయలసీమ ప్రాంతానికి చెందిన పాలెగాడు సింగనమల బొబ్బిలి రణబాలి (విజయ్ దేవరకొండ) దృష్టికి వెళ్తుంది. భద్రమల్లన్న స్వామి ఆయుష్షుతో పెరిగిన రణబాలి.. బ్రిటీష్ పాలకులకు ఎలా ఎదురుదిరిగాడు? తినడానికి తిండిలేక అతి భయంకరమైన కరువుతో బాధపడుతున్న ప్రజలకు ఎలా అండగా నిలిచాడు? కరువుకు కారణమైన మద్రాసు కమిషనర్‌ని ఎలా అంతం చేశాడు? ఈ కథలో జయమ్మ(రష్మిక) పాత్ర ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

షారుఖ్ ఖాన్ 'కింగ్' సంచలనం..

విడుదల ముందే రూ. 800 కోట్ల భారీ బిజినెస్!



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'కింగ్' తెరపైకి రాకముందే బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. టాలెంటెడ్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం డిసెంబర్ 24, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. అయితే, సినిమా థియేటర్లోకి రాకముందే ప్రీ-రిలీజ్ బిజినెస్ పరంగా భారీ వసూళ్లను రాబట్టి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవల విడుదలైన 'తు మిలా జాయే' సాంగ్ టీజర్, రొమాంటిక్ విజువల్స్, యాక్షన్ సీక్వెన్సులు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. పలు మీడియా నివేదికల ప్రకారం.. 'కింగ్' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్, థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్, ఓవర్సీస్ రైట్స్, మ్యూజిక్ అలాగే శాటిలైట్ లేదా టెలివిజన్ హక్కుల ద్వారా దాదాపు రూ. 800 కోట్లకు పైగా ప్రీ-రిలీజ్ బిజినెస్ లావాదేవీలను పూర్తి చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ భారీ డీల్స్ కారణంగా బాలీవుడ్ చిత్రసీమలో ఈ ప్రాజెక్ట్ అత్యంత భారీ క్రేజ్ సంపాదించుకున్న చిత్రంగా నిలిచింది. ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ పెట్టిన నిర్మాణ వ్యూహం కూడా హాట్ టాపిక్ అయింది. 'కింగ్' సినిమా అంచనా బడ్జెట్ దాదాపు రూ. 350 కోట్ల నుండి రూ. 450 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. అంటే సినిమా విడుదలకు ముందే తన నిర్మాణ ఖర్చును సులభంగా అధిగమించడమే కాకుండా, పెట్టిన పెట్టుబడికి దాదాపు రెట్టింపు లాభాలను ప్రీ-రిలీజ్ డీల్స్ ద్వారా వెనక్కి రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్ తో పాటు ఆయన కూతురు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com